

చంద్రికా హిందోళం ఖండ ఏక ఝంప తాళం

పుడమినిందరి బట్టె - భూతము కడు
పొడవైన నల్లని - భూతము

కినిసివోడ మిం - గెడి భూతము
పునుక వీపు పెద్ద - భూతము
కనలి కవియు జీ - కటి భూతము
పొనుగు సింగపు మోము - భూతము

చేటగాళ్ల మిం - చిన భూతము
పోటు దొరలపెద్ద - భూతము
గాటపు జడల బిం - కపు భూతము
జూటరి నల్లము - సుగు భూతము

కెలసి బిత్తలే తిరి - గేటి భూతము
పొలుపు దాంట్ల పెద్ద - భూతము
బలుపు వేంకటగిరి - వయి భూతము
పులుగు మీది మహా - భూతము

దశావతారాలను దశవిధాలుగా వర్ణించారు అన్నమా చార్యులు. శ్రీవేంకటేశ్వరుని తో ఆయనకున్న చనవు అపారమైంది. ఆ చనువుతో స్వామిని ఒక భూతంగా మార్చి అపూర్వమైన అపరమైన ఈ సంకీర్తన వెలయించారు. శ్రీవిష్ణువును భూతం అంటే ఏమి దోషం ? సహస్రనామస్తోత్రంలో మొదటి శ్లోకంలోనే భూత శబ్ద సంబంధంగలవాడుగదా ఆ శ్రీమహావిష్ణువు.

ఓం విశ్వం విష్ణు ర్వషట్కారో భూతభవ్య భవత్ప్రభుః

భూతకృత్ భూతభృత్ భావో భూతాత్మా భూతభావనః

పంచభూతములూ తనయందు ఆవిర్భవించే భూతము అది. పంచభూతాశ్రయమైనది ప్రపంచం. పంచభూతాకారంగా ప్రపంచాన్నంతటినీ పట్టిన భూతం, తన మాయా తిమిరాకృతి జగత్తు నంతటినీ ఆవరించిన పొడవైన నల్లని భూతం అట ఆ శ్రీవేంకటాచలేశ్వరుడు.

ఓడలు మింగగల పెద్ద చేప భూతం - మీనావతారం.

పునుక లేనంత పెద్ద వీపుగల భూతం - కూర్మం.

కనలికవియు చీకటి భూతం - వరాహావతారం

పొనుగు సింగపు మోము - భూతం నృసింహావతారం.

చేటగాళ్ళ మిం - చిన భూతం -మూడు పాదాలతో విక్రమించిన వామనావతారం.

పోటు దొరల పెద్ద భూతం - రాజులందరినీ హతమార్చిన పరశురామావతారం. గాటపు జడల బింకపు భూతము - పధ్నాలుగు సంవత్సరాల వనవాసపు బింకపు పట్టుదలతో జుట్టు జడలు గట్టిన శ్రీరామావతారం.

జూటరి నల్లము - సుగు భూతం శ్రీ కృష్ణావతారం.

కెలసి బిత్తలే తిరి - గేటి భూతము. బుద్ధావతారం - బౌద్ధులకు శిరోముండనం సంప్రదాయం.

పాలుపుదాంట్ల పెద్ద - భూతము -గుఱ్ఱాన్నెక్కిదూకించే కల్క్యవతారం.

పులుగు మీద మహా - భూతము - గరుడాధి రూఢుడైన మహావిష్ణువు.